సీరియల్

విషసర్పాల సికిందర్

(గత సంచిక తరువాయి)

మేడమీదికి ముఫ్ఫైరెండు మెట్లెక్కితే ఎదురయ్యే మొదటి గదిలో యెప్పుడూ నిశ్శబ్దం రాజ్యమేలుతూ వుంటుంది.

ఆ ప్రశాంతతని భంగపర్చడానికి యెవరూ.... సాహసించరు, ఎంతో అవసరమైతే తప్ప. ఆ అవసరమూ తమది కాకుండా వుండాలి. అప్పుడే క్షేమంగా వుండగల్గుతారు.

అలా తమదికాని అవసరంతో ఆ గదిలో అడుగు పెట్టిన శంభూనాథ్, జింబోతో గుటకలు వేస్తూ నిలబడ్డారు.

ఆ వార్త ఎలా చెప్పాలో తోచలేదు వాళ్ళకి.

వాళ్ళకెదురుగా ఎత్తయిన మెత్తని బెడ్ మీద పడుకుని, పైపు కాలుస్తూ వున్నాడొక వృద్ధకాయుడు.

వాళ్ళిద్దర్నీ అతను తదేకంగా గమనిస్తున్నాడు—అది చూసేవాళ్ళకు మాత్రమే.

అతను రోజుకు పదహారు గంటలు ఆలోచిస్తాడు. రెండు గంటలు తింటాడు. ఆరు గంటలు నిద్రపోతాడు.

అందుకే అతని కెప్పుడూ ప్రశాంతతే కావాలి.

ఒకసారి మిడిల్ ఈస్టులో ఏ నమూనాలో భవనం కట్టుకోవాలో ఆలోచిస్తోంటే, ఎక్కడ్నించో ఒక పిట్ట వచ్చి ఫ్యానుకు కొట్టుకుని తనమీదపడి చచ్చినందుకు, కోపంతో అరుచుకుంటూ వచ్చి; ఆ చుట్టుపక్కల పిట్ట లేకుండా కాల్చి పారెయ్యమన్నాడు.

ఒక్కోసారి అతని ఆలోచనలకి మూడ్ కుదరదు—

అప్పుడు తాజాగా కోడిపిల్లల్ని తెప్పించి, వాటికి సూదులు గుచ్చుతూ ఆనందిస్తూంటే, అవి చేసే ధ్వనులకి అతని మెదడులో గంటలు మ్రోగుతాయి.

ఒకవేళ తన ఆలోచన ఫలించకపోతే—

అప్పుడు తన ఇష్టదైవం పటాన్ని ముందుంచుకొని తిట్ట రాని తిట్లు తిడతాడు. అవి భయంకరంగా బయటికి వినిపిస్తోంటే, ఆ చుట్టుపక్కల ఎవరూ వుండరు.

ఆలోచన ఫలిస్తే—

పటంముందు సాష్టాంగపడి ముక్కు నేలకు రాచి రాచి రక్తం వచ్చేలా చేసుకుంటాడు. అప్పుడా రుధిరంతో తిలకం అద్దుతాడు. అందుకే అతని ముక్కెప్పుడూ చిలక కొట్టిన జాంపండులా వుంటుంది.

తనకెవరైనా ఆగ్రహం తెప్పించే పని చేస్తే—

యాసిడ్‌లో పడేస్తానని బెదిరిస్తాడు. ఆ బెదిరింపుకి సైకలాజికల్‌గా కారణాలు తీయవచ్చు. అతనికి పైశాచిక మనస్తత్వమనుకునే వాళ్ళకి, అంతరంగంలో అతను రెట్టింపు పిరికితనం కలవాడని తెలియదు. అతని విపరీత చేష్టలు చూసి జడుసుకునేవాళ్ళు, సహజంగానే అతని బెదిరింపుల్ని సీరియస్‌గా తీసుకుంటారు. అందులో సంభవా సంభవాల్ని యోచించరు. యోచించనివ్వదు

అతని శాడిస్టికల్ ఇమేజ్.

లేకపోతే తన వైఫల్యానికతను దేవుణ్ని దూషించడు.

దాని కారకుల్నిపట్టి శిక్షించేవాడు.

తనకంటే చిన్న చిన్న మూగజీవాల్ని తప్ప అతను హింసించడానికి సాహసించడు. అతని సోకాల్డు శాడిజం వెనుక బోలెడు ఇన్ఫీరియారిటీ వుంది.

ఇదే అతని చేత వ్యూహాలల్లిస్తుంది. ఫాంటసీలు సృష్టిస్తుంది. వాస్తవంలో తను చేయలేనివి అనుచర వర్గంతో చేయించి అహాన్ని తృప్తిపరచుకుంటాడు.

రెండు నెలల క్రితమే అతనికీ కోరిక కలిగింది. మూకుమ్మడిగా మనుషుల్ని చంపాలని, ఇంకా ఈ నోరు లేని ప్రాణులతో తృప్తిపడలేక పోయాడు. తనతోటి మనుషుల ప్రాణాలతో ఆడుతున్నప్పుడే తనేమిటో రుజువవుతుంది. వియ్యానికైనా సమఉజ్జీ వుండాలి. తనలోని ఇన్ఫీరియారిటీని ప్రారద్రోలాలంటే ఇప్పుడు మానవ జాతితో తలపడక తప్పదు!

మానవ లోకాన్ని భయభ్రాంతుల్ని చేయాలి!

మనుషుల్ని గజగజలాడించాలి!

తనంటే హడలిపోవాలి!

తనిప్పుడు స్వాప్నిక జగత్తులో తృప్తిపడడం మానేసి, వాస్తవంలో తన శక్తియుక్తులేమిటో నిరూపించుకోవాలి. లోకానికి చూపించాలి!

ఈ కోరిక అతనిలో బాగా నాటుకుపోయింది. అది రోజురోజుకు, అధికమవుతోంటే ఆలోచనల్ని పూర్తిగా ఆచరణా విధానంమీదికి కేంద్రీకరించాడు. అప్పుడతనికి 'వంక' కావాలనిపించింది ఈ కార్యక్రమానికి. తనిప్పుడు ఉన్మాదికాదు. చేసేది అర్థవంతంగా వుండాలి. లోకానికి

ఉపకరించాలి. ఆ కారణంగా అందర్నీ చంపడం ప్రయోజ కత్వం అన్పించుకోదు.

అతనికి పత్రికలు చదివే అలవాటుంది. ప్రపంచంలో ఏం జరుగుతోందో తెలుసుకుంటాడు. స్త్రీలపై రోజు రోజుకీ అత్యాచారాలు పెరిగిపోతున్నాయని గ్రహించాడు. అప్పుడతనికి వంక దొరికింది. ప్రతి వంచకుడ్నీ వధించడం ద్వారా తన కోరిక నెరవేరడమేగాక, సమాజానికి ఎంతో కొంత మేలు జరుగుతుందనిపించింది.....

అంతే, అప్పుడతను పథకాలాలోచించసాగాడు.

పథకాలల్లడంలో అతను దిట్టే అయినా, ఆచరణ కొచ్చేటప్పటికి భీరువే. అప్పుడతన్ని పిరికితనం, ఇన్ఫీరియారిటీ ఆవహిస్తాయి. ఈ హైదరాబాదుకి రాకపూర్వం అతను ఔరంగబాదులో చెఱకు పండించుకునే సామాన్య రైతు. యశ్వంత్ రావ్ గైక్వాడ్ అంటే ఆ చుట్టుపక్కల అతిమంచి అమాయకమైన మరాఠీ రైతుబిడ్డ మాత్రమే.

కానీ ఆ అమాయక రైతుబిడ్డ ఓ అర్థరాత్రి అమాంతంగా బందిపోటు అయిపోయాడు. ఏడాదిక్రితం ఎవరో భూస్వామిని దోచుకుని పారిపోతూ తన ఇంట్లో బలవంతంగా తలదాచుకున్న కిరాతక ముఠాతో పరిచయం ఏర్పడి, ఆ కాన్సెప్టే పరిచయంతోనే తన్ని తాను అత్యంత సాహసికుడిగా వూహించుకునే యశ్వంత్ రావ్ గైక్వాడ్ కి, ఇక తెగించాలన్న కోరిక పట్టుపగ్గాల్లేకుండా పోయింది....

ఆ కిరాతక ముఠా సరళిలోనే అతను పోవాలనుకున్నాడు. పట్నం వెళ్ళి రెండు రోజులు బాగా గమనించి, పట్టపగలు 'దుబాదియా' బ్యాంక్ ని దోచుక

నేందుకు పథకం వేశాడు. ఆ సందర్భంలోనే కైగణేశ్ బార్‌లో అతనికి శంభూనాథ్, జింబోలు పరిచయ మయ్యారు.

పట్నంలో చిన్న సైజు చోర శిఖామణులుగా వుంటున్న వీళ్ళిద్దరూ, యశ్వాంత్ పథకం వినగానే అతనికి జీహుజూర్ గాళ్ళయి పోయారు. వాళ్ళు యశ్వంత్‌ని తమ అమ్ని పొటెంట్ థింక్‌టాంక్‌గా భావించారు. యశ్వంత్‌కి కూడా వాళ్ళలో విశ్వాసం ఏర్పడింది. పథకం చెప్పేసి ఇంటికెళ్ళిపోయి తలుపు వేసుకుని కూర్చున్నాడు.

పథకం సూపర్ హిట్ అయి, ఆ మధ్యాహ్నమే డబ్బు సంచులతో వచ్చేసి తలుపులు తట్టారు వాళ్ళు. కానీ తర్వాత ఓ చిన్న దుర్వార్త కూడా చెప్పారు వాళ్ళు. వాళ్ళు ఎన్నుకున్న మరిద్దరు పోలీసులకి దొరికి పోయారు. లాఠీపడితే లబలబలాడి మన్‌హార్ రాగంలో అంతా ఆలాపించేస్తారు వాళ్ళు. దాంతో గుండెలు దిగజారి, భయస్థుడైన యశ్వంత్‌రావ్ తక్షణం ఓ డబ్బు సంచీ పుచ్చుకుని పారిపోయాడు రైల్వేస్టేషన్‌కి.

అలా అతను హైదరాబాదు వచ్చి చేరుకున్నాడు. ఈ ఏడాదంతా కాజేసుకొచ్చిన మూడులక్షల రొక్కంతో బెదురుతూ బెదురుతూ గడిపాడు. పోలీసులెప్పుడూ అతను భయపడినట్టు అతని గడప తొక్కలేదు. కొంచెం స్వేచ్ఛా వూపిరి పీల్చుకుంటూండగా మనసు తిరిగి ఊహాలల్లడం ప్రారంభించింది .... వాటి ఫలితమే ఈ మనుషుల్ని చంపాలన్న కోరిక.

ఈ కోరికకు వంక దొరికింది. కానీ జంకు వుండనే వుంది. అతనికేదీ స్వయంగాచేసే సాహసం లేదు,

చేయించగలడు తప్ప. అప్పుడతనికి బాలరాజ్ జ్ఞాపక మొచ్చాడు. బాలరాజ్ సిటీలో గూండాల్ని కిరాయికి సరఫరా చేసే కాంట్రాక్టర్ గా వుండేవాడు. అతన్ని రెండుమూడుసార్లు ఊరికే కలిసిన పరిచయం వుంది. అతను యశ్వంత్ ఆలోచన, కోరిక విని — నవ్వి — సైకో పథిక్స్‌తో తను పనిచెయ్యడని నిష్కర్షగా చెప్పేశాడు.

యశ్వంత్ దెబ్బతిన్నాడు.

అప్పుడు రెండువందల కోడిపిల్లల్ని హింసించాడు. కొత్త ఆలోచన పుట్టింది. బాలరాజ్ ని అప్రోచ్ అయ్యాడు. కొత్త ప్రపోజల్ ముందుంచాడు—

"హత్యలు మనం చెయ్యం. అవే జరుగుతాయి. అత్యాచారణకి బలైన ఏ రౌద్రక్రూర ప్రతీకార వాంఛితురాలో కారకురాలవుతుంది. అలాంటి ఒకామె మనకు దొరికితే చాలు. ఆ సందడిలో సందు చూసుకుని దండిగా సొమ్ము చేసుకోవచ్చు. ఆమె డబ్బులేని సామాన్యుల్నే చంపుతుంది. మనం డబ్బున్న డిజనేరేట్స్‌ని దోచుకుంటాం. డబ్బు! డబ్బు! డబ్బంటే చేదా నీకు? చెప్పు, నీ వాటా పాతిక. సై అయ్యంటే ఇప్పుడే ముహూర్తం. ఓ. కే?"

"ఓ.కే, ఓ.కే, డబుల్ ఓ.కే!" డబ్బు మాట మందలా పనిచేసింది బాలరాజ్ మీద. అంటే దాసుడై పోయాడు.

యశ్వంత్ వెంటనే తానుకున్న ప్రకారం అర్గనైజ్ చేయడం ప్రారంభించాడు. నమ్మకస్థులైన మనుషుల ప్రశ్న వచ్చినప్పుడు శంభూనాథ్, జింబోలు జ్ఞాపకం వచ్చారు. వెంటనే ఔరంగాబాద్ లో జైగణేశ్ బార్ కి ఉత్తరాలు వ్రాసి వాళ్ళని రప్పించుకున్నాడు — వస్తూ జింబో మరిద్దరు నమ్మకస్థుల్ని తెచ్చాడు—సంతోష్, సుభాష్‌లని.

శ్రీ మహాలక్ష్మీవారి వెరైటీ నవలలు

వెలువడినవి!

1.	రేపటి కొడుకు	మల్లాది వెంకట కృష్ణమూర్తి	12-00
2.	నత్తలొస్తున్నాయి జాగ్రత్త (విజయ సీరియల్)	,,	17-00
3.	కౌగిట్లో కృష్ణమ్మ (ఆంధ్రజ్యోతి సీరియల్)	లల్లాదేవి	16-00
4.	మంచుబొమ్మలు	వేల్పూరి సుభద్రాదేవి	18-00
5.	అమానుషం (ఆపన సీరియల్)	వసుంధర	15-00
6.	కైలాస నగరం (ఆపన సీరియల్)	శ్యాంబాబు	15-00
7.	జీవనయాత్ర	మాదిరెడ్డి సులోచన	17-00

కాపీలు అన్ని పుస్తకాల షాపులలోను లభించును. లేదా మాకు వ్రాయండి.

ఫోన్ నెం : 63322

శ్రీ మహాలక్ష్మీ బుక్ ఎంటర్ ప్రైజెస్

గవర్నరు పేట—విజయవాడ - 2.

బాలరాజ్ తను కొందరు ఆపరేటర్స్‌ని తెచ్చాడు, ఓ చురుకైన యువతితోసహా. ఆమె పేరు దేవయాని. ఆమె గొంతులు అనుకరించడంలో, మనుషుల్ని అనుకరించడంలో దిట్ట. ఆర్గనైజేషన్ మొత్తం రెడీ అయింది.

అప్పుడే పైన చెప్పిన రౌద్రక్రూర ప్రతీకారవాంఛితు రాలా కామెని గాలించి పట్టుకోవడంతో ప్రారంభమైంది మొత్తం ఈ స్నేక్ సొసైటీ వ్యవహారం....

యశ్వంత్ రావ్, పైపు నోట్లోంచి తీసి, "ఏం జరిగింది, శంభూ?" అనడిగాడు, వాళ్ళిద్దర్నీ చూస్తూ.

శంభూనాథ్ ధైర్యంగా పెదవి విప్పాడు. "బ్యాడ్ న్యూస్. మన కలెక్టింగ్ స్పాట్ గురించి పోలీసులకి తెలిసిపోయింది...."

"తెలిసిపోయిందా!" యశ్వంత్ దిగ్గున లేచి నిల్చున్నాడు, "ఎలా?"

శంభూనాథ్ ధైర్యం తెచ్చుకున్నాడు. కిటికీ దగ్గర బయటికి చూస్తూ నిలుచున్న ఆమె వెనుక అందచందాల్ని చూసి కళ్ళు తిప్పుకున్నాడు చటుక్కున, "ఆ ముసలాడు-విశ్వేశ్వర్రావ్ చెప్పేశాడట, బాస్! నారాయణ్ ఫోన్ చేశాడు."

యశ్వంత్ చిన్న కళ్ళు మరింత ముడుచుకున్నాయి. అతను సాలోచనగా నేలవంక చూసి ఆమెవైపు తిరిగాడు. తను కూడా తిరిగి అతన్ని చూసింది దేవయాని.

"ఓహ్. అయితే మనం స్పాట్ మార్చెయ్యాలి! దేవయానీ, సువ్వెవ్వరికి ఫోన్ చేశావో వాళ్ళకి మళ్ళీ చెప్పు—స్థలం మారుస్తున్నామని...."

"అలాగే."

"శంభూ, నువ్వు కూడా! ఏ స్పాట్‌ని ఎన్నుకోవాలి,

"ముఖచిత్ర వ్యాఖ్యల పోటీ"

ఈ నెల "సప్లిమెంట్" ముఖచిత్రాలు (అట్టమీది బొమ్మ, అట్టచివరి బొమ్మ) పరిశీలించండి. రెండు ము ఖ చి త్రా ల కు సంబంధం వుండేటట్లుగా ఒక్క-మాటలోగాని, చిన్న వాక్యంలో గాని, పోస్టుకార్డుపై వ్రాసి, ఈ నెల 7 వ తేదీ లోపు మాకు చేరేటట్లు పంపండి.

'హోమ్ డెలివరీ' సభ్యులు తమ పూర్తి చిరునామాతో పాటు, తమ నెంబర్ కూడా వ్రాయాలి.

మాకు వచ్చిన వ్యాఖ్యలలో అత్యుత్తమమైన వ్యాఖ్యకు ఏడాదిపాటు పత్రిక లేదా సప్లిమెంట్ బహుమతిగా పంపుతాము.

"హోమ్ డెలివరీ"

మీరు 'హోమ్ డెలివరీ' సభ్యులుగా చేరితే, నెల నెలా పత్రిక మరియు సప్లిమెంట్ రెండూ కలిపి రు. 10/- లకే మా ఏజెంట్ ద్వారా గాని, వి.పి. ద్వారాగాని మీ యింటి దగ్గర అందజేస్తాము. ఇందుకు అయ్యే ఖర్చులన్నీ మావే.

మీరు చేయవలసిందల్లా రు. 5/-లు పంపి 'హోమ్ డెలివరీ' సభ్యత్వము పొందటమే.

'హోమ్ డెలివరీ' వల్ల మీకు కాపీలు నెలనెలా గ్యారంటీగా, త్వరితంగా చేరుతాయి. మీ ఇంటిదగ్గరనే డబ్బు చెల్లించి కాపీలు పొందవచ్చును. కాపీలకోసం మీరు ఏజెంట్ చుట్టూ తిరగాల్సిన అవసరం వుండదు. కాపీలు దొరకలేదనే నిరాశ, పోస్టులో పోయే సమస్య, ఎంతమాత్రం లేదు.

నెల నెలా వి. పి. తీసుకోవటం కష్టమనుకునేవారు ఏడాది పైకము రు. 120/-లు ముందుగా పంపవచ్చును.

ఆలోచించావా?"

"లేదు, బాస్."

అతనుఅర చేతిలో పిడికిలితో కొడుతూ తిరగసాగాడు.

"బాంబే రూట్! కూకట్ పల్లి దాటాక ఎడమవైపు, హైవేకి లోపల ఒక కూలిపోయిన మసీదు వుంటుంది చూడండి! అదే మన స్పాట్, ఓ.కే?"

"ఓ.కే, బాస్. ఇప్పుడే వెళ్ళిచూసి ఎరేంజ్ చేస్తాం."

"గుడ్, ఇంకేమిటి న్యూస్?"

శంభూనాథ్ తన ప్రక్కన జింబోని చూసి, చెప్పాడు. "మనకిక భోకాలేదు, బాస్. పోలీసులు ఇంకా హత్యలు జరగవని నమ్ముతున్నారు. సుహాసిని నిన్నటి అనుభవంతో మళ్ళీ ప్రయత్నించదని అనుకుంటున్నారు. వాళ్ళు కట్టడినంతా రిలాక్స్ చేశారు....ఇంకే జాగ్రత్తలూ, హెచ్చరికలూ చేయలేదు....మీరిందాక వినేవుంటారు రేడియోలో."

యశ్వంత్ తల విదిలించాడు, "లేదు, నేను వినలేదు. నా ట్రాన్సిస్టర్ పనిచేయడంలేదు, శంభూ."

ఆ క్షణంలో తన వెన్ను జలదరించిందని తనకే తెలుసు — శంభూనాథ్ నిటారుగా అయి జింబోని చూశాడు—అతడి వెన్ను కూడా జలదరించే వుంటుంది.

"మీ రేడియో ఎలా పాడయింది, బాస్?" అడిగాడు జింబో సహజంగా.

"ఏమో తెలియదు" యశ్వంత్ ట్రాన్సిస్టర్ అందుకుని జింబోకిచ్చాడు, "దీన్ని మార్చి కొత్తది పెట్టండి."

"అలాగే, బాస్" తీసుకున్నాడు జింబో.

అతనూ శంభూనాథ్ దొంగచాటుగా చూపులు మార్చుకున్నారు. (ఇంకా వుంది)